# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

**భారత ప్రభుత్వము మరియు ఇతరులు**

**వర్సెస్**

**శ్రీ బిహారీలాల్ సిధానా**

**మార్చి 25, 1997.**

**(శ్రీ కా. రామస్వామి, శ్రీ డి.పి. వధ్వా న్యాయమూర్తులు)**

**ప్రభుత్వ ఉద్యోగ సేవా చట్టములు :**

కేంద్ర పౌర సేవలు [తాత్కాలిక సేవలు] నియమాలు, 1965.

నియమము 5(1) – తొలగింపు – ఢిల్లీ పాల పథకము – నగదు ఉద్యోగి – ఒకటి కన్నా ఎక్కువ మారులు నిధుల దుర్వినియోగము – చట్ట రీత్యా చర్యలు ప్రారంభించుట – ఉద్యోగిని తాత్కాలికముగా ఉద్యోగము నుండి తొలగించుట – చట్ట రీత్యా అభియోగము విచారణలో ఉన్న దశలో, తీసివేత ఉత్తరువులు జారీ చేయుట – ఉద్యోగి నేర అభియోగము నందు నిర్దోషిగా ప్రకటింపబడినాడు. పునర్నియామకము కొరకు రిట్ పిటిషను నివేదించుట. ఉన్నత న్యాయస్థానము యొక్క ఏకసభ్య ధర్మాసనము అట్టి రిట్ పిటిషను కొట్టి వేసింది. ద్విసభ్య ధర్మాసనము, అట్టి సమాప్తి ఉత్తరువు కళంకమును ఆపాదిస్తూ (తాత్కాలికముగా ఉద్యోగము నుండి తొలగింపు) జారీ చేయబడిందని ప్రకటిస్తూ, క్రింది తీర్పును వెనుకకు త్రిప్పి పంపింది. కాని ఉద్యోగిని పునర్నియామకము చేయుటకు బదులుగా, రూ.2.50/- లక్షల పరిహారము

చెల్లించవలసిందిగా ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగి నిర్దోషిగా ప్రకటించబడినంత మాత్రాన, అతను పునర్నియామకానికి స్వయం చాలకముగా అర్హుడు కాడు – ఉద్యోగి, ఒక తాత్కాలిక ప్రభుద్యోగి అయినందు వలన, నియమము 5(1) యొక్క సహాయము ద్వారా, విచారణ జరిపించకుండా అతనిని తొలగించు అధికారము కలదు – పరిహారము చెల్లింపమని ఆదేశించుటలో ఉన్నత న్యాయస్థానము పొరపడింది. ద్విసభ్య ధర్మాసనము యొక్క తీర్పును కొట్టి వేస్తూ ఏకసభ్య ధర్మాసనము యొక్క తీర్పును పూర్వస్థితికి తేవాడమైనది.

**పౌర అప్పిలేటు పరిధి** : పౌర అప్పీలు నం. 2668 ఆఫ్ 1997.

ఢిల్లీ ఉన్నత న్యాయస్థానము L.P.A No. 215 ఆఫ్ 1979 నందు తేదీ 12-09-1996 నాడు ప్రకటించిన తీర్పు నుండి.

అప్పిలెంట్ల తరపున : శ్రీ V.R. రెడ్డి అదనపు సొలిసిటర్ జనరల్, Ms. సుష్మా మంచాల మరియు D.S. మెహ్రా ప్రతివాది తరపున : శ్రీ గుర్మీత్ సింగ్

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును ప్రకటించబడింది.

సెలవు మంజూరు చేయబడి, ఇరువైపుల వాదనలు ఆలకించడమైనది. డిల్లీ ఉన్నత న్యాయస్థానము, LPA No. 215/1979 నందు 12-09-1996 నాడు ఒక ద్విసభ్య దర్మాసనముచే ప్రకటింపబడిన తీర్పును, అభిశంస్తిత్తు ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు తలెత్తింది. ప్రతివాది ఢిల్లీ పాల పథకము నందు తాత్కాలిక నగదు

ఉద్యోగిగా పని చేస్తున్న కాలము నందు, ఒకటికన్నా ఎక్కువ సార్లు అతడు నిధుల దుర్వినియోగము చేసినట్లుగా కనుగొనబడింది. ఎప్పుడైతే Rs. 17, 744. 91 ల నిధుల దుర్వినియోగము జరిగినట్లు 2-4-1972 నాడు అతని పై నేరారోపణ చర్య ప్రారంభించబడిందో, అ నేరారోపణ చర్య విచారణలో ఉన్న కాలమునందే, సమర్ధ అధికారిచే 24-4-1972 ఈ క్రింది ఉత్తరువులు జారీ చేయబడినవి. కేంద్రీయ పౌర సేవ (తాత్కాలిక సేవలు) నియమాలు, 1965 నందు నియమము (5) యొక్క ఉప నియమము (1) మరియు దాని యొక్క ఉపనియమమును అనుసరించి, నేను, శ్రీ B.L. సిధాన, నగదు ఉద్యోగి తాత్కాలికముగా విధుల నుండి దూరముగా ఉంచబడిన ఢిల్లీ పాల పథకమును వెంటనే వీధుల నుండి తొలగిస్తున్నాను. అతనికి [నోటీసు ఇచ్చుటకు బదులుగా] అతనికి ఒక నెల జీత భత్యాలకు సరియైన మొత్తాన్ని, ఏదైతే అతను ఇంతకు ముందు స్వీకరిస్తున్నాడో, అతను తాత్కాలికముగా ఏ రోజు నుండి అయితే విధులను ధూరముగా ఉంచబడ్డాడో, దానిని వెంటనే అతనికి చెల్లించవలసినదిగా ఆదేశిస్తున్నాను.”

ప్రతివాది నేరారోపణ అభియోగము నందు నిర్దోషిగా ప్రకటింపబడినందు వలన, అతను ఈ రిట్ దరఖాస్తును దాఖలు చేసినాడు. తన యొక్క తీర్పు నందు, గౌరవనీయ న్యాయమూర్తి, ఈ క్రింది విధంగా అభిప్రాయపడినాడు.

“నగదు గుమాస్తా యొక్క దరఖాస్తు విశ్వాసము మరియు నమ్మకానికి సంబంధించింది. పిటిషనర్ పైన మోపిన నిందలు రుజువు కానప్పటికి కూడా, ఒక సాధారణ యజమాని, ఉద్యోగిని కొనసాగింపు

కోరదగినది కాదని అభిప్రాయము తో అతనిని ఉద్యోగము నుండి తొలగిస్తాడు. పైన గమనించిన రీతిలో, అతని పై నేర విచారణ మొదట చేసిన ఒక సంవత్సరము తరువాత మరియు విచారణ తరువాత రెండు సంవత్సరములకు అతని యొక్క తొలగింపు ఉత్తరువులు జారీ చేయడము జరిగింది. అతని పై గల విచారణ పూర్తి కానందు వలన, అతని యొక్క అపరాధిత్వమును గూర్చి ఒక ఖచ్చితమైన అభిప్రాయానికి రాలేకపోయినారు. దరఖాస్తు దారునిపై ఎటువంటి చెడు ఆరోపణలు కాని, తొలగింపు ఉత్తరువునందు చేయబడలేదు. అతనికి ఎలాంటి కళంకము ఆపాదించబడలేదు. విచారణ వల్ల కానీ, నేర విచారణ దావాయందు కానీ అతనికి ఎలాంటి శిక్ష విధించబడలేదు. ఈ పరిస్థితుల దృష్ట్యా అతని తొలగింపు నిష్కా పట్యమయినది మరియు ప్రామాణికమైనది. ఈ ఉత్తరువు హానికరమైనవి కానందు వలన మరియు ఎలాంటి ద్రోహచింతన, నిరూపించబడినందున, దాని వెనుక గల పరిస్థితుల లోనికి చూడనవసరము లేదు.

అప్పీలు నందు, ద్వి సభ్య ధర్మాసనము, తొలగింపు ఉత్తరువు నందు, ప్రతివాది యొక్క సేవలు [తాత్కాలికముగా విధుల నుండి దూరంగా ఉంచబడినారు] అను కళంకముతో, జారీ చేసినందున, కేంద్రీయ పౌర సేవలు (తాత్కాలిక సేవలు) నియమాలు, 1965 నందలి నియమము 5(1) అనుసారంగా ఉత్తరువుల యందు ఒక కళంకము ఆపాదించబడింది మరియు ఆ ఉత్తరువుల యందు అతను తాత్కాలికముగా విధుల నుండి దూరముగా ఉంచబడినాడు అని పేర్కొనబడింది. ప్రతివాది అవినీతి అయినందు వలన ఎలాంటి విచారణ జరిపించకుండా, ఉద్యోగము నుండి తొలగించినారన్నది

అంగీకరించవలసిన విషయము కాబట్టి అది అన్యాయము. ఫలితంగా అతనిని పునర్నియామకము చేయుటకు బదులుగా, న్యాయస్థానము అప్పిలెంటు – యజమాని Rs. 2.50 లక్షల పరిహారము చెల్లించమని ఆదేశించింది. అట్టి ఆదేశాలకు వ్యతిరేకంగా ఈ అప్పీలు దాఖలు చేయబడింది. ప్రతివాది నేర న్యాయస్థానము ద్వారా నిర్దోషిగా ప్రకటింపబడిన మాట వాస్తవమే కానీ, ఆ నిర్దోషిత్వము తనంత తానుగా, ప్రతివాదిని ఉద్యోగము నందు పునర్నియమించుటకు ఎలాంటి హక్కును ప్రసాదించదు. అప్పటికి కూడా, సమర్థత అధికారికి, అపరాధ ఉద్యోగిని, తిరిగి విధులలోనికి తీసుకోవలెనా, లేక కేంద్ర పౌర సేవ (వర్గీకరణ, నియంత్రణ మరియు అప్పీలు) నియమాలు లేక తాత్కాలిక సేవ నియమాల ప్రకారము క్రమశిక్షణ చర్య తీసుకోవలెనా అన్న విషయంలో, నిర్ణయం తీసుకునే అధికారం అతనికి ఉంది. విధుల నుండి తాత్కాలికముగా దూరంగా ఉంచుటకు ముందు, ప్రతివాది తాత్కాలిగా ఉద్యోగిగా పనిచేస్తున్నాడు అన్న మాట వాస్తవము. ఉద్యోగము నుండి తొలగింపు ఉత్తరువు నందు, అతడు విధుల నుండి దూరంగా ఉంచబడ్డాడు అని సూచింపబడినవి వాస్తవము. ఒక ఉత్తరువును జారీ చేసినప్పుడు అతను విధులకు దూరంగా ఉంచబడ్డాడు అని, వివరించనంత మాత్రమున, అది అతని పై కళంకముగా సూచింపబడదు. ప్రభుత్వ ఉద్యోగి నిర్దోషిగా ప్రకటింపబడినంత మాత్రమున, అతనిని అది స్వయంచాలకంగా, పునర్నియమించుటకు హక్కును ప్రసాదించదు. ఇంతకు ముందు తెలిపిన విధంగా, అతని యొక్క ప్రవర్తన గురించి, పునర్నియామకు ముందు, విచారణ జరుపవలసి ఉన్నాదా లేక చట్ట ప్రకారము, అతని పైన తగిన చర్య వేరే రీతిలో అందుబాటులో కలదా,

అన్న నిర్ణయం తీసుకొనడానికి సమర్థ అధికారికి, అధికారం ఉంది ప్రతివాది తాత్కాలిక ప్రభుద్యోగి అయినందు వలన, నియమాలలోని, నియమము 5(1) ని అనుసరించి, ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరిచి నందువలన, అతనిని ఉద్యోగమునందు పునర్నియమించుటకు లేదా ఉద్యోగము నందు కొనసాగించుటకు నిర్ణయము తీసుకునే అధికారము, సమర్థత అధికారికి ఎల్లప్పుడు ఉన్నది. ఉద్యోగమునందు పునర్నియామాకము అనేది అతనికి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగ పరిచినందుకు, ఒక శిక్ష నుండి మినహాయింపుగా, అతనిని తృప్తి పరుచుటకు ఒక ధృవ పత్రముగా సూచింపబడుతుంది.

ఈ పరిస్థితులలో, ఉన్నత న్యాయస్థానము యొక్క ద్విసభ్య ధర్మాసనము, అతనికి పరిహారము చెల్లించమని ఆదేశించి పొరపాటు చేసింది. అలా ఆదేశించుట అతని నిధుల దుర్వినియోగానికి ఒక పారితోషికంగా, పరణింపబడుతుందని ఊహించలేకపోయి తాను తప్పిదము చేసింది.

ఆ విధంగా అప్పీలు అనుమతించబడింది. ద్విసభ్య ధర్మాసనము యొక్క తీర్పు ప్రక్కన పెట్టి, ఏక సభ్య ధర్మాసనము యొక్క తీర్పు ధ్రువపరుచడమైనది. రిట్ పిటిషను కొట్టివేయబడింది. ఖర్చులు లేవు.

అప్పీలు అనుమతించబడింది.